## సహ విద్యార్థినికి సరుకుల వితరణ!

ప్రజాభూమి, కామవరపుకోట




ప్రపంచ స్కౌట్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22న జరుపుకుంటారు. స్కౌట్ ఉద్యమాన్ని స్థాపించిన లార్డ్ రాబర్ట్ బాడెన్-పావెల్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని జిల్లా స్కౌట్స్ మేనేజర్ బిరుదు గడ్డ నాగేశ్వరరావు అన్నారు . స్కౌట్/గైడ్ వాగ్దానాన్ని పునరుద్ధరించడం ద్వారా మరియు స్కౌట్/గైడ్ 'బి ప్రిపేర్' అనే నినాదాన్ని దృష్టిలో ఉంచుకోవడం ద్వారా స్కౌట్స్ ప్రపంచ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా రావికంపాడు ఉన్నత పాఠశాల స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు స్కౌట్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్కౌట్ విద్యార్థులు గ్రామం లోని "ఏలేటి జ్యోతి " అనే అమ్మాయికి(వారం క్రితం జరిగిన యాక్సిడెంట్ లో కాలు తీసివేశారు )నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఈ సందర్భంగా అందజేశారు. తర్వాత హెల్మెట్ ధరించమని వాహన చోదకులకు " స్వీట్స్ " ఇచ్చి చెప్పడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు భీమరాజు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెత్తను సేకరించండి - సంపద సృష్టించండి - డివిజనల్ పంచాయతీ అధికారి రజావుల్లా

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రమునకు తరలించి, సంపద సృష్టించే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఫలవంతమైన కృషి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి రజావుల్లా అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా శనివారం బుట్టాయగూడెం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలను జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి రజవుల్లా, విస్తరణ అధికారి నిఖిల్ మధు శరణ్ సందర్శించారు. ఆయా పంచాయతీలలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాల తీరు, ఇళ్ల నుండి చెత్త సేకరణ విధానం, తదితర పారిశుద్ధ్య అంశాలను పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. కొన్ని గృహముల వద్ద జరుగు చెత్త సేకరణను స్వయంగా పరిశీలించి గృహ యజమానులతో మాట్లాడి, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చెత్త నుంచి తయారైనటువంటి సంపద( వర్మీ కంపోస్ట్)ను స్వయంగా పరిశీలించారు. డిఎల్ పిఒ వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జ్యోతి, గ్రామ కార్యదర్శి దేవ ప్రియుడు, తదితరులు ఉన్నారు.

## రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ కవలల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు భీమరాజు

ప్రజా భూమి, కామవరపుకోట




ప్రపంచ కావలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ రాజు అన్నారు. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు కామవరపుకోట మండలం నందు ప్రపంచ కవలల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ పాఠశాలలో నాలుగు జంటలు అనగా 8 మంది కవల పిల్లలు వేరువేరు తరగతుల్లో ఉన్నారు. వారిని ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు వీరిని పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేతిన శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కూడా అభినందించడం జరిగింది. ప్రపంచ కవలల దినోత్సవం అనేది మొట్టమొదటిసారిగా పోలాండ్ లో 1976 సంవత్సరంలో జరిగింది ఫిబ్రవరి 22వ తేదీన జరిగింది అని సందర్భంగా తెలియజేయడం జరిగింది.కవలలుగా పుట్టడం అనేటటువంటిది ఒక అదృష్టం అని అని చెప్పేసి ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడం జరిగింది. గుర్రం బాల రాముడు గుర్రం బాల లక్ష్మణుడు గంగ బిందు హారిక గంగ బిందు హర్షిత ఏలేటి అజయ్ ఏలేటి విజయ్ పేరాబత్తుల గ్రీష్మశ్రీ పేరాబత్తుల గీతాశ్రీ వీరందరిని పలువురు అభినందించారు.

## రాచన్న గూడెం లో టిడిపి నాయకులు ఎమ్మెల్సీ ప్రచారం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం పంచాయతీలోని పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎన్ డి ఏ కూటమి నాయకులు. కూటమి ప్రభుత్వం నిర్ణయించిన వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ వీరు ఎంతో ఉత్తమమైన వ్యక్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉండే లోటుపాట్లు పూర్తిగా గుర్తించిన వ్యక్తి సమస్య పరిష్కారం చేయగల సమర్థుడు కాబట్టి మీరు రాజశేఖర్ కు 1 నెంబర్ లో వారికి ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో రచన్నగుడెం గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పులుమోలు శివాజీ మండల తెలుగు యువత సెక్రటరీ పేరు బోయిన దాము ,ఎంపీటీసీ పూసం ఉదయ్ కుమార్, నాయకులు బరగడ రాజు, చిక్కాల రామకృష్ణ, బీసీ సెల్ తోట పండు, జనసేన పార్టీ గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ కుంజ్జా రమేష్, నాయకులు వీరమల్ల శ్రీను, సంకురు, లక్ష్మణరావు, పాల్గొన్నారు.

## జామాయిల్ కలప మాటున మారుజాతి కలప తరలింపు?

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఏజెన్సీ ప్రాంతం నుండి జామాయిల్ కలప మాటున మారుజాతి కలపను తరలించుకుపోతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలకు శనివారం ఉదయం జామాయిల్ కలపతో వెళుతున్న ఒక ట్రాక్టర్ బుట్టాయిగూడెం సాయిబాబా గుడి సెంటర్లో తిరగబడటంతో బయటపడిన కలప దుంగలు బలాన్ని ఇస్తున్నాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సాయిబాబా గుడి సెంటర్లో శనివారం ఉదయం జామాయిలు కలప లోడుతో ఒక ట్రాక్టర్ మితిమీరిన వేగంతో వెళుతూ, రోడ్డుపై బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో జామాయిల్ కలప క్రింద ఉన్న వేరే జాతి కలప దుంగలు బయటపడ్డాయి. ఈ విషయమంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో, అక్రమ కలప రవాణా విషయం బట్టబయలు అయింది. ఈ అక్రమ రవాణా పద్ధతిని చూసి ప్రజల అవాక్కయ్యారు. దీనిపై అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా, సంఘటన పై విచారణ జరుగుతుందని సమాధానం ఇచ్చారు.





## భీమవరం గునుపూడి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన డిప్యూటీ కమిషనర్.

ప్రజా భూమి భీమవరం





భీమవరం గునుపూడిలో వేంచేసి యున్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం, శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం,నందు ఈనెల 24వ తేదీ నుండి జరగబోవు వార్షక శివరాత్రి కళ్యాణ మహోత్సవముల సందర్భముగా ఏర్పాట్లను శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖడిప్యూటీ కమిషనర్ డి.యల్ .వి.రమేష్ బాబు, ఉపకమీష నరులు పరిశీలించారు.. ఈ పర్యవేక్షణలో ఈ.వి. సుబ్బారావు, డి.ఈ.ఒ, భీమవరం, వి.వెంకటేశ్వరరావు, తనిఖీదారు,కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.

## ఈ కార్యాలయంరైతు భరోసా కేంద్రమా- రైతు సేవా కేంద్రమా

ప్రజా భూమి ముద్దనూరు



ప్రభుత్వ మారి దాదాపు 8 నెలలు కావస్తున్న కొన్ని ప్రభుత్వ కార్యాలయం ఆరు నెలల క్రితం పేరు మార్చిన గత ప్రభుత్వం పెట్టిన పేర్లతోనే ఇప్పటికీ కొన్ని కార్యాలయాలు నడుస్తున్నాయి అన్నదానికి ఓ నిదర్శనమే ఇది, స్థానిక స్టేట్ బ్యాంకు వెనకాల ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటికి రైతు సేవా కేంద్రాలుగా పేర్ల మార్చారు. అయినా స్థానిక వ్యవసాయ అధికారులు కార్యాలయాల పేర్లు మార్చకుండా నిర్లక్ష్యం వహిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. పైన ఈ బోర్డును చూసిన కొందరు స్థానికులు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను రైతు సేవ కేంద్రాలుగా పేరు మార్చాలని ఆదేశించినఎంత నిర్లక్ష్యంగా పేరు మార్చకుండానే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని విమర్శించుకుంటున్నారు. అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న పిచ్చి పార్టీ మొక్కలను తొలగించి శుభ్రం చేయించుకుని ఉండాలని అలాగే ఇకనైనా పేరు మార్చాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోయిన రైతుల సమావేశాన్ని జయప్రదం చేయండి

### కరపత్రాలు ఆవిష్కరించిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు

ప్రజా భూమి:బ్రహ్మంగారి మఠం



కడప జిల్లా బి.మఠం మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూముల పోతున్న రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ఈనెల 24వ తేదీన మల్లేపల్లి లో రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జయప్రదం కోసం శనివారం కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శివకుమార్ మాట్లాడుతూ...

రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూముల్లో రోడ్లు వేయడం చాలా దుర్మార్గకరమైందని ఆయన తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూములకు సంబంధించి సాంకేతిక లోపం తో సమస్యలు ఉండడంతో వాటిని పరిష్కరించి రైతుల భూములు పోతున్న రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నేషనల్ హైవే లో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారందరికీ నష్టపరిహారం ఇప్పించే బాధ్యత మాది అని చెప్పిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఏమయ్యారని వారు తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు పోతున్న వారికి అందరికీ జిల్లా రెవిన్యూ అధికారులు మండల రెవెన్యూ అధికారులు నేషనల్ రోడ్డు హైవే అధికారులు చర్చించి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి లేని పక్షంలో రైతులను కలుపుకొని దశల వారి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. 24వ తేదీన మల్లెపల్లిలో జరగబోయే సమావేశాన్ని రైతులు, గ్రామస్తులు, మేధావులు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు గోవింద్, అజయ్, ప్రసాద్, కార్యకర్తలు ఆంజనేయులు, చిన్నప్ప, వీరనారాయణ, బిగ్ బాస్, సోమిరెడ్డిపల్లి అరవింద్ లు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కళ నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయము

ప్రజాభూమి ముద్దనూరు



పేద ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం మరింత అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని హౌసింగ్ ఈ,ఈ, గురు ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని పేదలకు ప్రభుత్వ గృహాలు మంజూరయ్యి ఇంకా పూర్తికాని వాటికి అదనపు సహాయం చేస్తుందని అన్నారు. వీరిలో బిసి లకు(చేనేత ), %ాజ/ాు% లు కుల ధ్రువీకరణ పత్రం తీసుకుని మీ యొక్క సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని సంప్రదించి ఈ అదనపు ఆర్థిక సహాయంతో తమ సొంత ఇళ్లను పూర్తి చేసుకోవాలన్నారు. ఇన్చార్జి హౌసింగ్ ఏఈ గురు రాజా తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి కోరుకున్న టిడిపి నాయకులు గోవిందపురం నానిని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, గోవిందపురం అనువంశిక వైద్యులు గొట్టిముక్కల వెంకట వల్లి సుబ్రహ్మణ్యం (నాని) గత కొద్ది రోజుల క్రితం రాజానగరం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తలకు తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లారు. కొంతమూరు వద్ద కేశవ ఎమర్జెన్సీలో వైద్యం చేయించుకుని ప్రాణాపాయం నుండి బయటపడి తొందరగా కోలుకున్న నాని రాజు జగ్గంపేట ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శనివారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాజపూడి సర్పంచ్ బుసాల విష్ణు, కమ్మెల దుర్గాప్రసాద్, మారిశెట్టి రాధా, రాయి సాయి, బోండా రాజేష్, వెలిశెట్టి శ్రీను, వెలిశెట్టి బుజ్జి, మండపాక అప్పన్న దొర, కొండ్రోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ డే వారోత్సవాలనూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని కమల హైస్కూల్లో సైన్స్ డే వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు బహు మతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంభం సిఎల్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుండాల ముక్తేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరిం చేలా, తయారు చేసేలా ఆలోచనలు ఉండాలన్నారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ డే నువిజయవంతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పి పుల్లయ్య, జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి ఓబినబోయిన రామాంజనేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ నిజాయతి

### ఆటోలో మరిచిపోయిన 10 కాసుల బంగారు నగలతో ఉన్న బ్యాగ్ ను పోలీస్ లకు అందచేత. పెదపూడిఆటో డ్రైవర్ రామకృష్ణ ను అభినందించి సన్మానం చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా అన్నవరంకు చెందిన ఊర సుధ తన కుటుంబ సభ్యులతో నిన్న కాకినాడలో బంధువుల వివాహంమునకు హాజరై తిరిగి ఈరోజు ఉదయం అన్నవరం వెళ్ళడానికి గాను సర్పవరంలో దిగి, ఆటోలో నగలతో ఉన్న బ్యాగ్ మరచిపోయారు.ఆటోలో బ్యాగ్ మరిచి పోయిన విషయం తెలుసుకుని, వెంటనే సర్పవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.వెంటనే సర్పవరం ఎస్సై పి.శ్రీనివాస్ కుమార్, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆటోను పెదపూడిలో గుర్తించి, పెదపూడి ఎస్సైకి సమాచారం అందించారు.నవమాచారం అందుకున్న పెద్దపూడి ఎస్సై కె.రామారావు వెంటనే ఆ ఆటో గురించి వెతకడం తెలుసుకున్న డ్రైవర్ రామకృష్ణ తన ఆటోలో వదిలివేసిన బ్యాగ్ ను గుర్తించి పెదపూడి ఎస్సైకి అందజేశారు.బంగారం నగలతో ఉన్న బ్యాగ్ ను స్వాధీనం చేసుకుని సుధకు ఎస్పీ ద్వారా అందజేసినారు.నిజాయితీతో నగల బ్యాగ్ ను తిరిగి అందజేసిన పెదపూడికి చెందిన ఆటో డ్రైవర్ యర్రంశెట్టి రామకృష్ణను జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించి సన్మానించారు.తాము ఆటోలో వదిలేసిన నగల బ్యాగును బాధ్యతతో వెతికి తమకు అప్పగించిన సర్పవరం పెదపూడి పోలీసులకు,కాకినాడ జిల్లా ఎస్పీ, ఆటో డ్రైవర్ రామకృష్ణ, ఊరా సుధ, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డా ఆదినారాయణ చేగుండె కవాట వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక టీమ్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రముఖ గుండె వ్యాధుల వైద్య నిపుణులు డా ఆదినారాయణ చేగుండె కవాట వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూగుండె కవాట వ్యాధి అవగాహన దినోత్సవం ఫిబ్రవరి 22 తేది న జరుపుకుంటామని,గుండ వ్యాధి భారాన్ని తగ్గించడానికి హార్ట్ వాల్వ్ వ్యాధులు- ప్రమాద కారకాలు, లక్షణాలు, గుర్తింపు మరియు చికిత్స - గురించి అవగాహన పెంచడానికి అంకితం చేయబడిన వార్షిక దినోత్సవం అని తెలిపారు. నోటి ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తే మన గుండె ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చని తెలిపారు.డా ఆదినారాయణ మాట్లాడుతూ గుండె కవాట వ్యాధులు ఈ క్రింది కారణాల వల్ల సంభవిస్తాయని వయసు పెరగడం వలన గుండె కవాటాలలోకాల్షియం పేరుకుపోవడం,కొరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండె కణజాలాలను బలహీన పరుస్తుందని ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా పేరుకుపోవడంరేడియేషన్ ఎక్స్పోజర్ వంటివి ప్రధాన కారకాలని అన్నారు.గుండె కవాట వ్యాధులలో సాధారణంగా కనపడే లక్షణాలు..వ్యాయామంతో ఛాతీలో నొప్పి (యాంగిన )శ్వాస ఆడకపోవడం (డిస్ప్నియా)అలసటపని చేస్తున్నప్పుడు తలతిరుగుతున్నట్లు లేదా మూర్ఛపోతున్నట్లు అనిపించడంక్రమరహిత హృదయ స్పందనలు (అరిథ్మియా) లేదా గుండె దడ అసాధారణ రక్తపోటుస్థాయిలుచీలమండలు లేదా కాళ్ళ వాపులు వంటి లక్షణాలు కనపడితే వెంటనే కార్డియాలజిస్ట్ కి చూపించుకోవాలని కోరారు.

